*తక్షణ ప్రచురణ కొరకు..*

NCDEX SPOT

# ఆంధ్రప్రదేశ్‌లో ఎఫ్‌సిఐ ద్వారా గోధుమలను అమ్మటానికి ఒప్పందం చేసుకున్న ఎన్ స్పాట్

హైదరాబాద్, డిసెంబర్ 15,2010 :– ఫుడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా(ఎఫ్‌సిఐ) మరియు ఎన్‌సిడిఇఎక్స్ స్పాట్ ఎక్స్చేంజ్ (ఎన్‌స్పాట్)లు ఆంధ్రప్రదేశ్‌లో ఓపెన్ మార్కెట్ సేల్స్ స్కీమ్ (ఓఎంఎస్ఎస్) క్రింద గోధుమలను అమ్మడం కోసం భాగస్వామ్య ఒప్పందం చేసుకున్నాయి.

ఓఎంఎస్ఎస్ క్రింద అధికమొత్తంలో గోధుమలను ఎఫ్‌సిఐ అమ్మడం కోసం ఎన్‌స్పాట్ అవసరమైన ఏర్పాట్లును చేస్తోంది. దీని వల్ల ఆంధ్రప్రదేశ్‌లోని ఆయా ఫ్లోర్ మిల్స్‌కు టర్న్ ఎరౌండ్ టైమ్ చాలా వరకూ తగ్గి పోవడంతో పాటు ఎన్‌స్పాట్ ఫ్లాట్‌ఫాం ద్వారా స్టాక్ పొజిషన్ కూడా తెలుసుకునే వీలుంది. ఈ భాగస్వామ్య ఒప్పందం ద్వారా ఎఫ్‌సిఐ, ఎన్‌స్పాట్‌లు తమ ఫండ్స్‌ను సమర్ధవంతంగా వినియోగించుకోగలవు.

ఎఫ్‌సిఐ ఉన్నతస్థాయి అధికారులతో మే 15,2009న ఎన్‌స్పాట్ సిబ్బంది కలువటం ద్వారా ఎఫ్‌సిఐ మైండ్ సెట్ చాలా వరకూ మారింది. ఒఎంఎస్ఎస్ స్కీమ్‌కు ఉన్న పరిమితులు, కేంద్ర ప్రభుత్వం ధరలను నిర్ణయించడం.. ఈ ఆక్షనింగ్ వంటి కారణాల వల్ల ఆంధ్రప్రదేశ్ ఫ్లోర్ మిల్స్ ఈ ఆక్షన్‌లో పాల్గొనటం చాలా తక్కువగా ఉండేది.

'ఎన్‌స్పాట్ అందించే ఎలక్ట్రానిక్ మార్కెట్ ప్రదేశాల వల్ల పిఎస్‌యులు పలు వ్యవసాయ సంబంధిత ఉత్పత్తులను అమ్మే వీలు ఉంటుంది. ఎలక్ట్రానిక్ ట్రేడింగ్ ద్వారా తమ సామర్ధ్యంను కూడా మెరుగుపరుచుకునే వీలు పిఎస్‌యులకు కలుగుతుంది. పిఎస్‌యుల నుండి అమ్మకాలు జరిగే ఆయా కమొడిటీలకు భారత్ అంతా మార్కెట్ కూడా ఏర్పడుతుంది. ఈ క్రమంలోనే ఎన్‌స్పాట్ ఇప్పటికే ఎఫ్‌సిఐ నిబంధనలను అనుసరించి ఫ్లోర్ మిల్లర్స్‌కు సభ్యత్వంలను కూడా అందజేస్తుంది' అని ఎన్‌స్పాట్ హెడ్ రాజేష్ సిన్హా అన్నారు.

ఎన్ స్పాట్ ఇటీవలనే ఆంధ్రప్రదేశ్‌లోని ఎఫ్‌సిఐ వద్ద రిజిస్టర్ చేసుకున్న ఫ్లోర్ మిల్లర్స్‌తో ఎస్ఎంఎస్ ఆధారిత ట్రేడింగ్ కూడా ప్రారంభించింది.

నవంబర్ 30,2010 నాటికి ఎన్‌స్పాట్ 50000 మెట్రిక్ టన్నులకు పైగా ఫుడ్ గ్రెయిన్స్ – ముఖ్యంగా ఆయిల్ సీడ్స్, పల్సెస్‌ను – ట్రేడింగ్ చేయడం జరిగింది. తద్వారా భారతదేశంలో అత్యధికంగా ఫుడ్ క్రాప్స్‌ను ట్రేడింగ్ చేస్తోన్న స్పాట్ ఎక్స్చేంజ్‌గా ఎన్‌స్పాట్ గుర్తింపు పొందింది. ఎన్‌స్పాట్ ప్రస్తుతం ఎంఎంటిసి, పిఇసి, హాఫెడ్ మరి రాజ్‌ఫెడ్ లాంటి పిఎస్‌యులతో సన్నిహితంగా పనిచేస్తోంది. వీరు పలు రాష్ట్ర ప్రభుత్వాలతో పాటుగా రాజస్తాన్ ప్రభుత్వంకు చెందిన మండీ మోడ్రైజేషన్ ప్రాజెక్టుతో కూడా కలిసి పనిచేస్తోన్నారు.

*ఎన్‌స్పాట్ గురించి..*

ఎన్‌సిడిఇఎక్స్ ప్రమోట్ చేస్తోన్న ఎన్‌సిడిఇఎక్స్ స్పాట్ ఎక్స్చేంజ్ (ఎన్‌స్పాట్) భారతదేశంలో అగ్రశ్రేణి ఎలక్ట్రానిక్ స్పాట్ ఎక్స్చేంజ్ సంస్థ. ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్తాన్, కర్నాటక, మధ్యప్రదేశ్, గుజరాత్ మరియు కేరళ

రాష్ట్రప్రభుత్వాలతో కలిసి పనిచేస్తోందిప్పుడు. ఎన్‌స్పాట్ ఇప్పటికే విజయవంతంగా గోల్డ్, సిల్వర్, షుగర్, చానా మరియు ఆర్ఎం సీడ్స్‌లో కాంట్రాక్ట్‌లను ఆరంభించింది. నేషనల్ కమోడిటీ అండ్ డెరివేటీస్ ఎక్స్చేంజ్ లిమిటెడ్ (ఎన్‌సిడెక్స్) అనుభవం వల్ల లభించిన ఉత్సాహంతో ఎన్‌స్పాట్ ఇప్పుడు ఎలక్ట్రానిక్ ట్రేడింగ్ ప్లాట్‌ఫామ్‌ను రూపొందించడం జరిగింది. సాంకేతిక సామర్ధ్యం మరియు మార్కెట్ ఫ్రెండ్లీ ట్రేడింగ్ ఫీచర్స్‌ను కలుపటం వల్ల పారదర్శక వాతావరణంలో ట్రేడింగ్ చేయడం వీలవుతుంది.

*మరింత సమాచారం కొరకు దయచేసి సంప్రదించండి..*

రాజేశ్ కుమార్ సిన్హా, హెడ్, ఎన్‌సిడిఇఎక్స్ స్పాట్

ఫోన్ : 022-6640 6519 / 91674 49111